# మన రాజధాని పాట్కాడ

ఎం. ఎస్. సత్తి

నో స్తులారా

నేను ఇంతకుముందు మీకు హైదరాబాద్‌లో మొదటిరోజును గురించి చెప్పిన ఇప్పుడు నాకు ...ర పుర్సత్ (వి[శాంతి) దొరికింది కాబట్టి నా ...ండో రోజునుగురించి చెప్తాత వినుండ్రి

ఆగుండ్రి నా రెండో రోజును గురించి చెప్పే ...ముందట నా గురించి జెర్ర చెప్పాలె ! మీలోపట ...ొందరు నన్ను వట్టి తెలివిలేనోన్నని అనుకుంటు న్నారు ఆ కాలంల రెండోది చదివినంటే ఈ కాలంల వదోది చదువుతున్న పిల్లగాండ్ల కంటే కూడా ఎక్కువ తెలివిగలోడ్నే! అప్పటి చదువు లకూ ఇప్పటి చదువులకూ ఎంతో ఫరక్ (భేధం) ఉంది ఇయ్యాల్ల రేపటి చదువులు వట్టి వాన కాలప చదువులు ...గుకని మీరు నాకు కూడా కొద్దో గొప్పో తెలివున్నదని ఇకముందట అనుకుంటరని ఆశపడుతున్న.

ఇక ఆ సంగతి పోనిచ్చి రెండోరోజు సంగతికి వస్తాం

నేను పట్నంకు వచ్చిన మొదటిరోజంతా మామ తోటి బస్సులల్ల, రిక్షాలల్ల తిరుగుట్లనే సరి పాయె ! అందుకని ఆరోజు ఏమంత గమ్మతనిపియ్య



లేదు అందుకని రెండోరోజు నేనే ఒక్కణ్నే పట్నమంత తిరిగొస్త నసుకొన్న ఆ సంగతి మామ నడిగిన ఆయన చాన మంచోడు కాబట్టి సరే పొమ్మని వో రూపా యిచ్చిండు అంతేగాక గౌలిపుర లనే ఉన్న వో సైకిల్ టెక్సీకి నన్ను తీసుకపొయ్యి ఆ టెక్సీమాలక్ ( యజమాని )తోటి నాకు ములాకాత్ ( పరిచయం ) చేయించిండు మా మామ లేకున్న కూడా నాకు సైకిల్ కిరాయికి ఇచ్చేటట్టు ఒప్పించిండు

* *

నేను సైకిలెక్కి తొక్కబోయే ముందు మామ నాకు కొన్ని జాగ్రత్తలు చెప్పిండు "సైకి లెప్పటికి రోడుకు ఎడమదిక్కే నడిపియ్యాలె ! ఎవరన్న అడ్డమొస్తే గంటి బజాయించాలె కాని గంటి బజాయించకుండనే పక్కకేలి తీసుకపోవద్దు గంటిలేని సైకిల్లూ, వెనుక డేంజర్‌లైట్ లేని సైకిల్లు కిరాయికి తీసుకోవద్దు సైకిలు మెల్లగ తొక్కాలె జోర్‌తోటి తొక్కి ఎవరికన్న టక్కరిస్తే పోలీసోల్లు పట్టుకుంటరు నడకుమీదుండే తెల్లలైను దాటిపోవద్దు అట్ల పోతే సైకిలు కోర్టుకి పోతది" అవన్నీ విన్నంక వాటిని గట్టిగ దిమాక్ ( మెదట్లో ) ల పెట్టుకొని సైకిలెక్కిన

నా సైకిలు సిమిటిరోడ్డుమీద మోట రురికి నట్టు ఉరుకుడు మొదలుపెట్టింది మా వూర్లె సైకిలు ఎంత జోర్‌తోటి తొక్కినా ఏనుగు నడిచి నట్టు మెల్ల మెల్లగా నడిచేది కాని ఇక్కడ నున్నటి రోడుమీద సర్రున జారిపోతంది

అట్ల తొక్కుకుంట చార్‌మినార్‌దాక వచ్చిన చార్‌మినార్‌కు ఎడమచెయ్యి దిక్కు పోలీస్‌ఠాన (స్టేషన్ ) ఉంది అందుకని దాని ముందటికేలి సైకిలు మెల్లగ తొక్కుకుంట పోయిన అది దాటంగనే రోడుకు రెండు దిక్కుల వెండి, బంగారం దుకాణాలు శురువైనై జర్రదూరం పోయేవరకు ఒక చౌరస్తా ( నాలుగు రోడ్ల కూడలి ) వచ్చింది దాని నడుమ ఒక పెద్ద హౌజుంది దానిమీద చుట్టూరా ఇనుప పైపులునైన ఆ పైపులకు చిన్న చిన్న సొక్కలునైన ఆ సొక్కలల్ల కేలి నీళ్ల మీ ది చిమ్మిచ్చి పోస్తనైన దానిపేరు "గుల్జార్ హౌజ్" అని ఒకాయిన చెప్పిండు ఆడ నిలబడి నాలుగు రోడ్ల దిక్కు చూసిన దిక్కు కొక్కటి చొప్పున నాలుగు కమాన్లు ( ఆర్చి ) నైన అందుకని ఆ కమాన్ల నడుమున్నంత జాగను "చార్ కమాన్" అని పిలుస్తరట !

అట్లనే ముందటికి పొయ్యి రెండో కమాన్ (దానిపేరే మచిలీ కమానట !) దాటంగనే బట్టలు దుకాణాలు శురువైనై కొన్ని బట్టల దుకాణాలను దాటంగనే ఓ సంది వచ్చింది ఆ సందికి ముందట "నానక్‌రాం భగవాన్‌దాస్ సైన్స్ కాలేజ్ " అని ఒక పెద్ద బోర్డు రాసి పెట్టుంది ఆ సందిల కేలిపోతే ఆ కాలేజీ వస్తదని తెలుసుకున్న ఆ సందికి కుడిపక్క ఒక పెద్ద పోస్టాఫీసుంది దాని ముందట "జాంబిలీ పోస్టాఫీస్" అని రాసుంది మూసీనదికి ఇవతలి దిక్కున బస్తీ లన్నిటికి ఈ పోస్టాఫీసే పెద్దదట వచ్చే కారట్లూ, పొయ్యే కారట్లూ మొదట ఇండ్లకే రావాల్నట !

ఆ పోస్టాఫీసునూ, దాని పక్కకున్న బట్టల దుకాణాలను దాటుకుంట వచ్చి నా సైకిల్ నయాపూలెక్కింది ఆ పూల్‌మీద రెండు దిక్కులున్న ఫుట్‌పాత్‌లమీద రకరకాల మనుషులు రకరకాల వస్తువులను అమ్ముతున్నారు వాళ్ళను చూసుకుంట పోతున్నంతలో ఫుట్‌పాత్‌మీదున్న ఒకడు నన్నాపిండు ఏందని అడిగిన వాడిట్ల చెప్పిండు

"బాబూ, నేను ఈ వూరు చూసుటానికి వచ్చిన కాని ఎవడో నిన్న నా మనీపర్స్ కొట్టేసిండు అందుకని నేను ఆకలితో మాడిపోతన్న ఒకవేళ నువ్వు నా ఈ పెన్ను వో ఐదు రూపాయలకు కొంటే నేను బతుకత ఇది నేను ఇరవై రూపాయలకు కొన్న "

నేను ఆ పెన్ను చేతిలక తీసుకొని చూసిన మంచిగనే ఉన్నది అయ్యో, పాపం ! ఈయనక రాసుకునే పెన్ను అమ్ముకునే గతి పట్టింది గదరా! అనిపించింది ఆ పెన్ను కొంటే ఆయనకు జర్రనన్న మదత్ (సహాయం) చేసినట్లయి తదని నేను మా వూరుకేలి తెచ్చుకున్న పది రూపాయలకేలి ఐదు

---

డాక్టరు - (నడివీధిలో కనుపించిన ఒక రోగితో) - ఏమయ్యా! మతి మరుపని ఒక్క రోజు మందు పుచ్చుకుని, పూర్తిగా ఎగ్గొట్టేశావే ! ఇలా గయితే ఎలా తగ్గుతుందయ్యా నీ మతికురుపు ?

రోగి :- లేదండీ! మర్నాడు వద్దామనుకున్నా గానీ మీ "డిస్పెన్సరీ" ఎక్కడుందో మర్చిపోయా !

పి వెంకటరత్నం (చీపురుపల్లి)

---

ఆయనకిచ్చి పెన్ను తీసుకున్న ఇరవై రూపాయల పెన్ను ఐదు రూపాయలకొచ్చిందిరా, అని సంతోషపడ్డ

అట్ల నేను నయాపూల్ దాటి అఫ్జల్‌గంజ్ మీదికేలి గౌలిగూడా చేరుకున్న గౌలిగూడలో అన్ని ప్రింటింగ్ ప్రెస్‌లూ, ఫొటో స్టూడియోలే ఉన్నయా, అనిపించింది

గౌలిగూడా, చమన్, పుత్లీ బావులీ దాటి 'కోటి' చేరుకున్న కోటి రోడు చాన యెల్పుంది ఆ రోడుకు ఎడమదిక్కున్న ఫుట్‌పాత్‌మీద బతుకుతెరువు విద్యలన్నీ కనిపిస్తనైన కొందరు గారిడ విద్య చేస్తున్నరు కొందరు జ్యోతిషం చెప్తున్నరు కొందరు ఇస్పేటాకులతోటి పైసలాడుతున్నరు నాకు ఇస్పేటాట చూడా లనిపించింది అందుకని సైకిలు దిగి ఇస్పేటాట ఆడేటోన్ని చేరుకున్న

వాడు మూడు ఆకులను ఒక తెల్లటి బట్ట మీద పక్క పక్కకు పెట్టి అటూ యిటూ వాటి జాగలను బద్లాయించుతున్నడు ( మార్చుతున్నాడు ) ఆ మూడిట్ల ఒకదానిమీద "రాణి" బొమ్ముంది "రాణి బొమ్మ ఈ మూడిటిలో ఎక్కడుందో దానిమీద మీరు ఎన్ని రూపాయలు పెడితే అన్నిటికి డబల్ నేనిస్త" నని అంటున్నడు చాలామంది పెడ్తున్నరు డబల్ రూపాయలు జీతాయించుతున్నరు నేను నా దగ్గరున్న ఐదు రూపాయల కేలి రెండు రూపాయలు ఒక ఆకుమీద పెట్టిన వాడు దాన్ని తిప్పి చూపిండు అది రాణి బొమ్మే ! అప్పుడు వాడు దానిమీద పెట్టిన నా కాయితాల నోట్లు తీసుకొని నాలుగు రూపాయల బిల్లలిచ్చిండు సంతోషంతోటి ఆ నాలుగు రూపాయలు తీసుకొని మల్ల ఆడకుండ (ఆడ్తే ఉన్నైన పోతయోనన్న భయంతోటి ) సైకిలెక్కి ముందుకు సాగిపోయిన

నా దిమాక్లకు రకరకాల ఐడియాలు వస్తనైన ఈ పట్నం ఎంత మంచిది ! ఇక్కడ జర్ర దిమాకున్నోడైతే రోజుకు ఎన్నైనా రూపాయలు సంపాయించొచ్చు నన్నే చూడుండ్రి నయాపూల్ మీద ఐదు రూపాయలకు ఇరవై రూపాయల పెన్నూ, కోటికాడ రెండీటికి నాలుగు రూపాయలు సంపాయించిలి

ఇట్ల ఆలోచించుకుంట రెండు చౌరస్తాలు దాటి మూడో చౌరస్తా చేరుకున్నా ఆ మూడో చౌరస్తాకు కుడిదిక్కున్న రస్తామీది కేలిపోతే "కాచీగూడా" స్టేషను వస్తదట నేను ఇంక జర్ర ముందటికి పోయిన ఇంకొక చౌరస్తా వచ్చింది దాని నడుమ వో పెద్ద విగ్రహ ముంది దానికింద "రాజ బహదూర్ వెంకట్రామారెడ్డి" అని రాసిఉంది

ఇంక అట్లనే సక్కగ రోడ్డు పట్టుకునిపోతే సికింద్రాబాదు వస్తదని తెలుసుకున్న

అక్కడ్నుంచి చౌరస్తాకు ఎడమదిక్కున్న రోడుకు తిరిగిన ఆ రోడు పట్టుకొని పొంగ పొంగ మల్లో చౌరస్తా వచ్చింది ఇదేంద్రా ఈ పట్నం నిండ చౌరస్తాలే ఉన్నయా అనిపించింది

ఇంతట్లనే కుడిదిక్కు వో పెద్ద బంగ్లా, ఎడమదిక్కు కూడ వో బంగ్లా కనిపించింది కుడిది "హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘమని" ఎడమది " న్యూ సైన్స్ కాలేజ్ " అని వాటి ముందట బోర్డులునైన

వాటిని దాటి ముందటికి పోయిన ఇక అడ్నుంచి రెండుదిక్కుల పెద్ద కాంపౌండు గోడలు శురువైనై వాటికి అక్కడక్కడ గేట్లునైన ఆ గేట్లకాడ నలుగురైదుగురు చొప్పున కాకీ బట్టలు తొడుక్కునోల్లున్నరు ఆ గేట్లకేలి చూస్తే లోపట పెద్ద పెద్ద బంగ్లాలూ, రకరకాల పండ్ల చెట్లూ, పూలచెట్లూ కనిపించినై అక్కడున్న వాళ్లల్ల ఒకాయిన తోటి అదేందని అడిగిన ఆయన అవన్నీ మన రాజధాని పాత రాజు ఉస్మాన్ అలీఖానూ, ఆయన కుటుంబమోల్ల బంగ్లాలనీ చెప్పిండు

అవన్నీ దాటుకుంట కొంతదూరం వచ్చేవరకు "ఆబిద్‌రోడ్" ఒచ్చింది ఆ రోడుమీద సైకిలును చాన హుషార్‌తోటి పట్టుకొని నడిపిస్తున్న ఇంతట్లనే ఓ హొటల్ కనిపించింది ఆ హొటల్ చూసేవారకు ఏమన్న తినాలన్న బుద్ధిపుట్టి సైకిలు

(47-వ పేజీ చూడండి)

# మనరాజధాని పోకడ

(17-వ పేజీ తరువాత)

ష్టాండులం పెట్టి హోటల్ లోపటికి పోయిన ఖాళీగా ఉన్న ఒక కుర్చీమీద కూర్చున్న

"క్యాహోనా ?" అడిగిండు ఒక హోటల్ నౌకరోడు

"ఇడ్లీ—సాంబార్ లావో" అని చెప్పిన

ఐదునిమిషాలల్ల ఇడ్లీ—సాంబార్ తెచ్చి ముందట పెట్టిండు ఆ ప్లేట్ల రెండు చెంచలు పెట్టిండు నేను దాన్ని తినంగానే మల్ల వచ్చి ఏం కావాలని ఉర్దూలో అడిగిండు

"ఏక్ చాయ్ లావో" అని అన్న

చాయ్ తెచ్చి ముందట పెట్టిండు దాన్ని తాగంగనే వో చిట్టీమీద 0 75 నంబరేసుకొని తెచ్చి నా కిచ్చిండు దాని తీసుకపోయి మేనేజర్ టేబుల్‌మీద పెట్టంగనే "బారాన" ఇయ్యిమన్న డాయన

అరే ! ఒక చాకు, ఒక ఇడ్లీ—సాంబార్‌కు బారా నవా ? వానికి దిమాక్ సంటర్నలేక అట్లడుగు తండో ఏమో ననుకొని "అయ్యా, నేను ఒక చాయ్, ఒక ఇడ్లీ—సాంబారే తిన్న" అని చెప్పిన

"ఆ, గావాటికే బారాన ఇయ్యి" అన్నడు వాడు

"హే భగవాన్, నన్ను ఈ హోటళ్లకు ఎందుకు రప్పించినవ్ ! ఉంకోసారి ఈ పట్నంల హోటలకు పోను" అని అనుకొని వానికి బారాన ఇచ్చి బయటికి వచ్చిన

ఆడినుంచి సుల్తాన్ బజార్ మీది కెలి, కోటి మీదికెలి పుత్లిబావురి చౌరస్తా కాడినుంచి ముందుకు పోబోయిన కాని అక్కడ నిల్చున్న వో పోలీసోడు వన్నాపిండు

"అప్పుడు నేను ఈదారికెలే ఇటువచ్చిన ఇప్పు డెందుకు మల్ల పోనిస్తలేవు" అని అడిగిన

"ఇది వన్‌వే ట్రాఫిక్ ! ఇటునుంచి రావాలె కాని పోవద్దు ఇదుగో ఈ పుత్లీబావురీ రోడ్ కెలిపోయి కుడిదిక్కు తిరిగితే నయాపూల్ వస్తది" అని చెప్పిండు

నేను ఆయన చెప్పిన దిక్కుకెలే జర దూరం పోంగనే అడ్డంగ ఒకరోడొచ్చింది కుడిదిక్కున రోడెక్కిన అట్లనే ముందుకు పొయ్యి బోలెడన్ని బస్సులు నిలబడున్న వో జాగను "సిటీ—బస్ స్టేషన్" అని తెలుసుకున్న ఇంకా జర ముందుకు పొయ్యేవరకు చాన ఎత్తున ఒక తెల్లటి బంగ్లె వచ్చింది దాని ముందట "స్టేట్ సెంట్రల్ లైబ్రరీ" అని రాసుంది దానిలోపట చానమంది పుస్తకాలు చదువుకుంటున్నట్టు అద్దాలకెలి జర జర కనబడ్డది

అట్లనే చూసుకుంట ముందటికి పొయ్యేవరకు నయాపూ లొచ్చింది ఇంతట్లనే ఒక మోటర్ సైకిలు నన్ను రాసుకుంట పోయింది ఎవడ్ర వీడు !, అని అటు చూసిన అరె ! ఒక ఆడామె నడిపిస్తుంది సైకిలుమోటరు !! నేను ఆమె దిక్కే చూసుకుంటూ సైకిలు తొక్కుతున్నంత ట్లనే నా సైకిలు వో ముసలామెకు టక్కరిచ్చింది నేను నా సైకిలు సంబాళించుకోపోయిన కాని పోయిద లేకుండ పోయింది ఆ ముసలామె ఫుట్‌పాత్ మీదా, నేను రోడుమీద పడ్డం అంతలోపట్లనే ఓ పోలీసోడు ఉరికొచ్చి నా సైకిలు గుంజుకున్నడు నేను ఏడుపుమొఖం పెట్టి 'అయ్యా, వాది తప్పయింది ఉంకోసారి మంచిగ తొక్కుత. ఈ మొదటిసారి వదిలిపెట్టు" అని బతిలాడిన కాని వాడు వినలేదు నా సైకిలు గుంజుకపోయి అక్కణ్నే ఉన్న అప్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ల వడేసి నాకొక్క రసీదు రాసిచ్చిండు

"దీన్ని తీసుకపోయి రేపు ఈ పూటొతం ఉన్న "సిటీ క్రిమినల్ కోర్టు"కురా అక్కడ కోర్టోల్లు చెప్పినంత జుర్మా నిచ్చి నీ సైకిలు తీసుకపో" అని అన్నడు పోలీసోడు

చచ్చిన్రా దేవుడా, అనుకుంట ఇంటిదారి పట్నాను

నేను ఇల్లు చేరేవరకు నాలుగైంది మా అత్త అన్నం తింటావా బాబూ" అని అడిదిగింది నేను మామ వచ్చినంక తింటనని చెప్పిన సరేనని వూరుకున్నది

పొద్మిమి ఆరు గంటలకు మామ వచ్చిండు రాంగనే నన్ను చూసి "ఎక్కడెక్కడికి పోయినవ్, ఎన్ని ధోకాలు తిన్నవ్" అని అడిగిండు

"కొందరు ధోకిచ్చిండ్రు—కొందరు నాతోటి ధోకా తిన్నరు" అని అన్న

"జరవా శ్లివరో చెప్పు వింట" అని అన్నడు

అప్పుడు ఇట్ల చెప్పిన "నేను నయాపూ లెక్కంగనే ఒకడు ఎవరో జేబు కొట్టేసిండ్రని ఇరవై రూపాయల పెన్ను నాకు ఐదు రూపాయల కిచ్చిండు"

"ఏది పెన్ను చూపెట్టు" అని అడిగిండు మామ

జేబులకెలి పెన్ను తీసిచ్చిన దాన్ని జరసేపటి దాకా పరీక్షచేసి పకపక నవ్వుకుంట "ఒరేయి బాబూ, ఈ పెన్ను చారానాకు కూడా పనికిరాదు కొన్ని రెండు రోజులకి పాడైతది" అని అన్నడు

నాకు ప్రాణం పోయినట్టయింది పోనీ రెండో దన్న జితాయించలేదా అనుకొని ఇస్పేటాటలో గెలిచిన నాలుగు రూపాయల బిళ్లలు తీసి చూపెట్టిన మామ వాటిని కూడ పరీక్షచేసి, ఆ బిళ్లలతోటి అర చేతిల రాసుకొని చూసి "ఔరీ పిచ్చోడా, ఇవి చెల్లని రూపాయలు" అని అన్నడు నాకు నిజంగ చచ్చిపోతున్నట్టనిపించింది ఇక మూడోది హోటలు ! అది ధోకే !! నాలుగోది సైకిలు టక్కరు ఇదీ ఒక తీరు ధోకే ! ఈ రెండు కూడా చెప్పిన

అప్పుడు మామ ఇంటి వాసాలు విరిగి మీద పడేటట్టు నవ్వుకుంట ఇట్లన్నడు "ఇది హైదరాబాదురా బాబు లంగలకూ, లఫంగలకు మశూర్ ! అందుకని ఇక్కడ చాన ఉశార్‌తోటి ఉండాలె ! బజార్ల కనిపించినవన్ని కొనుటానికీ, మనకు తెలవనోనితోటి మాట్లాడటానికీ, కనిపించిన హోటల్లల్ల చొరుటానికీ, దిక్కులు చూసుకుంట నడుసుటానికీ ఇక్కడ కోశిశ్ చెయ్యొద్దు"

సరే, ఇకముందటనన్న ఎవ్వరి ధోకాల పడుకుంట ఉశార్‌గా ఉండాలనుకున్న ★


తెలుగు పత్రికలన్నింటిలోనూ 'ఆంధ్ర సచిత్రవారపత్రిక' సర్క్యులేషన్ అత్యధికమైనది



# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధంలో చిక్కినవారిని ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు ఎండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొడలు, క్షయ, గడ్డలు, రాచ పుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు ఎన్నో సంభవింపవచ్చును

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధలనుండినివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల,స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి "అమిత దాహముతగ్గి . పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరముండ 2 రోజులలోనేలేక 3 మీకు చాలాభాగము నివారణయగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరిన టనిపించును. "వీనస్ ఛారమ్" కొద్దివ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును దీనికి ప్రత్యేక పథ్యము లేదు నిరాహారముతోనుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేంగుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగిన వారికి ఉచితముగా పంపబడును 50 బిళ్ళల ఖరీదు రు. 6-75 న పై మాత్రమే పోస్టేజి నిమిత్తం రు 1-6 న పై అదనం (ఒకే సారి రెండు, అంతకుపైగా సీసాలను తీసికొన్నచో పోస్టేజి ఉచితం )

Venus Laboratories (A P W)
P O Box No 587, Calcutta